22.04.2026
బుధవారం
www.bestvoicenews.com
bestvoice

# బెస్ట్ వాయిస్

తెలుగు దినపత్రిక

సంపుటి:10 | సంచిక : 304 | వెల:రూ 1/- వరంగల్ ఎడిటర్: కె.మోహన్‌రావు పేజీలు 08



- వేతనాలు, బకాయిలపై నిలిచిన డెడ్‌లాక్
- అర్ధరాత్రి నుంచి బస్సులు బంద్.. ప్రయాణికులకు కష్టాలు
- ప్రభుత్వ తదుపరి చర్యలపై ఉత్కంఠ

# తెలంగాణ వ్యాప్తంగా బస్సులు బంద్..

బెస్ట్‌వాయిస్, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) కార్మికులు, ప్రభుత్వానికి మధ్య నెలకొన్న ప్రతిష్టంభన మరింత ముదిరింది. సచివాలయం వేదికగా ఐఏఎస్ అధికారుల కమిటీతో ఆర్టీసీ జేఏసీ (JAC) నాయకులు జరిపిన చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకుండానే ముగిశాయి. సుమారు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ చర్చల్లో ఒక ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, కార్మిక సంఘాలు తమ సమ్మె నిర్ణయానికే మొగ్గు చూపాయి. దీంతో ముందస్తుగా ప్రకటించినట్లుగానే ఈరోజు అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె ప్రారంభం కానుంది. కార్మికుల డిమాండ్లపై చర్చించేందుకు ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికారుల కమిటీతో జేఏసీ నేతలు ఈరోజు మధ్యాహ్నం భేటీ అయ్యారు. ప్రధానంగా వేతన సవరణ, పెండింగ్‌లో ఉన్న బకాయిల విడుదల, కార్మికుల సంక్షేమం వంటి పలు అంశాలను జేఏసీ ప్రతిపాదించింది. అయితే, ప్రభుత్వం వైపు నుంచి స్పష్టమైన హామీ లభించలేదని కార్మిక సంఘాలు ఆరోపించాయి. చర్చల అనంతరం బయటకు వచ్చిన జేఏసీ నాయకులు, ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా మిగతా8లో..



## సీఎం అంటే హుందాగా ఉండాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలిపై బీఆర్ఎస్ నేత టి. హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం హుందాగా వ్యవహరించాలని సూచించారు. కె. చంద్రశేఖర్ రావు సభ నిర్వహించిన రోజే రేవంత్ రెడ్డి కూడా సభ పెట్టడం, కేసీఆర్ మాట్లాడటం ప్రారంభించగానే తన ప్రసంగం మొదలుపెట్టడం సరికాదని అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రసంగాన్ని యూట్యూబ్‌లో 36 లక్షల మంది చూశారని, రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కేవలం 4 లక్షల మంది మాత్రమే చూశారని పేర్కొన్నారు. దీంతో ఎవరి ప్రజాదరణ ఎంతుందో స్పష్టమైందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ తన 50 నిమిషాల ప్రసంగంలో ఎక్కడా రేవంత్ పేరు ప్రస్తావించలేదని గుర్తు చేశారు. కేసీఆర్ స్టేట్‌మెన్‌గా మాట్లాడితే, రేవంత్ రెడ్డి స్ట్రీట్‌మెన్‌లా మాట్లాడారని ఎద్దేవా చేశారు. తన ఢిల్లీ పర్యటనపై సీఎం అనవసర ప్రచారం చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. పార్టీ అధ్యక్షుడి సూచన మేరకే ఢిల్లీకి వెళ్లి న్యాయవాదులను కలిశానని చెప్పారు. సీఎం నమోదు చేస్తున్న కేసులను ఎదుర్కొనేందుకే ఈ పర్యటన జరిగిందని తెలిపారు.

# తెలంగాణ ఉద్యోగుల బదిలీలకు కొత్త మార్గదర్శకాలు..

- మే 1నుంచి మే 31 వరకు బదిలీలకు అవకాశం
- 01-01-2026 నాటికి ఒకే స్థానంలో కనీసం 3 సంవత్సరాలు పూర్తి చేసిన వారు బదిలీకి అర్హులు
- భార్య/భర్త కారణాలతో బదిలీ కోరే వారికి 3 సంవత్సరాల షరతు నుంచి మినహాయింపు
- 31-12-2025 నాటికి ఒకే చోట 4 సంవత్సరాలు పూర్తి చేసినవారిని తప్పనిసరిగా బదిలీ
- 4 సంవత్సరాలకు పైగా కొనసాగించరాదని స్పష్టం
- 31-05-2027 లోపు రిటైర్మెంట్ ఉన్న ఉద్యోగులకు ప్రత్యేక రాయితీ

8 లో





కొడగాని మోహన్‌రావు
-ఎడిటర్
99633 34550





## తాపీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

బెస్ట్ వాయిస్,మాడ్గులపల్లి:

మాడ్గులపల్లి మండలం ఆగా మోత్కూర్ గ్రామ తాపీవర్కర్స్ యూనియన్ సీఐటీయూ నూతన కమిటీని మంగళవా రంఏకగ్రీవంగాఎన్నుకున్నారు.కమిటీ నూతన అధ్యక్షుడిగా బొలికొండ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా పిల్లల మధు, ఉపాధ్యక్షులుగా అవిరెండ్ల సత్యం,సహాయ కార్యదర్శి గా వల్లపుదాసు వెంకన్న, కోశాధి కారి అవిరెండ్ల నాగేష్,గౌరవ సలహాదారుడిగా అవిరెండ్ల సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా నూతన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ ఆగామోత్కూర్ గ్రామంలో తాపీ వర్కర్ల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తాపీమేస్త్రీలు,భవన నిర్మాణ కార్మికుల హక్కులు, మెరుగైన వేతనాలు సంక్షేమపథకాలకోసంపోరాడతామన్నారు.కార్మికుల భద్రత ప్రమాద భీమా వంటి సౌకర్యా లనుకల్పించడానికితమవంతు కృషి చేస్తామని తెలిపారు.



## వివోఏ ల సమస్యల పరిష్కా రానికి రాజీలేని పోరాటం

- వివోఏ జేఏసీజిల్లా అధ్యక్షులు శరత్ కుమార్

బెస్ట్ వాయిస్,వేములపల్లి:

వివోఏలుఎదుర్కొనేసమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తున్నట్లు వివోఏ జేఏసీ నల్లగొండ జిల్లా అధ్యక్షు డు శరత్ కుమార్ కేతావత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోఏర్పాటు చేసిన వివోఎ ల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వం వివోఏ లకు 20వేల కనీస వేతనం ప్రకటించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.గ్రేడింగ్ విధానాన్ని రద్దుపరిచిఅర్హులైన వివోఏలకు సీసీలుగాపదోన్నతి కల్పించి భీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. వివో ఎ కు ట్యాబ్ సౌకర్యం కల్పించి హెచ్ఆర్పాలసీనిఅమలుచేయాలని ఆయన అన్నారు. వివోఎల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 18 వేల మంది విఓఏ లతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని, సమ్మెకు సైతం వెనకాడమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు విఓఏ లను ఒత్తిడికి గురి చేస్తాఉన్నారని, అకారణంగా వివోఏలను తొలగించే కార్యక్రమం చేస్తున్నారని. వివోఏ లను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులపై శాఖపరమైన చర్యలుతీసుకోవాలని లేనిపక్షంలో త్వరలోనే డిఆర్ డిఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామన్నారు.ఈ సమావేశంలో జెఎసి జిల్లా నాయకులు మునినాయక్,చిట్యాలదానయ్య,మండల అధ్యక్షురాలు సువార్త, రాణి, రూప, స్వప్న, సోమమ్మ, ధనలక్ష్మి, సోమమ్మ, పద్మ, పార్వతమ్మ, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం లో పోషణ పక్వాడ

బెస్ట్ వాయిస్,మిర్యాలగూడ:




మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆదేశాల మేరకు మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అన్నారం సెక్టార్ లోని మాలోతు తండ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అన్నారం సెక్టార్ సూపర్వైజర్ నిహారిక పాల్గొని మాట్లాడుతూ 0 నుండి 6 ఏళ్ల చిన్న పిల్లల ఆరోగ్యం, చిరు ధాన్యాలు సిరు ధాన్యాల కలిగే ప్రయోజనాలు,అంగన్వాడీ కేంద్రంలో అందించే పోషకాహారం గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే ప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసంతో పాఠశాలకు సిద్ధం కావడమే లక్ష్యంగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ఎవరైనా దాతలు సహకారం అందిస్తే పాంకుడి పోర్టల్ ద్వారా విరాళాలను అందించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, ఝాన్సీరాణి, షబానా, నజీమా, యశోద. తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నారి మృతి బాధాకరం






- నిందితులకు కఠిన శిక్ష పడాలి: పోరిక కిరణ్ కుమార్

బెస్ట్ వాయిస్,గోవిందరావుపేట(ములుగు):

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో ఇటీవల ఇరుగు శ్రావణ్-మమత దంపతుల నాలుగేళ్ల కుమారుడు అశ్రీత్ నందన్ అకాల మరణం చెందడం తీవ్ర విషాదకరమని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోరిక కిరణ్ కుమార్ అన్నారు. ఈ ఘటన ప్రాంతమంతటా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించడమే కాకుండా ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. పసిప్రాణం కోల్పోవడం సమాజానికే తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇరుగు శ్రావణ్ నివాసానికి మండల నాయకులతో కలిసి వెళ్లిన కిరణ్ కుమార్, చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులతో కొంతసేపు మాట్లాడి, వారి బాధను పంచుకుంటూ ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. జీవితాన్ని సరిగా చూడకముందే చిన్నారి ఈ లోకాన్ని విడిచిపెట్టడం అత్యంత దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “కన్నబిడ్డను కోల్పోవడం ఎంతటి వేదనో మాటల్లో చెప్పలేం. తల్లిదండ్రులకు ఇది తిరిగి రాని నష్టం. అయితే ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యం కోల్పోకుండా ఉండాలి. మీకు మేమంతా అండగా ఉంటాం” అంటూ కుటుంబానికి భరోసా ఇచ్చారు. వారి భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తానని హామీ ఇచ్చారు. బాధలో ఉన్న ఆ కుటుంబానికి వెంటనే రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసిన ఆయన, కుటుంబంలో ఉన్న ఇద్దరు కుమార్తెలలో ఒకరికి పదో తరగతి వరకు పూర్తి ఉచిత విద్యను అందిస్తానని ప్రకటించారు. అవసరమైతే మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పిల్లల విద్యాభవిష్యత్తు దెబ్బతినకుండా చూసుకోవడం సమాజం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ ఘటనకు కారణమైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. అమాయక చిన్నారి ప్రాణం తీసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టకూడదని, వారికి ఆదర్శప్రాయమైన కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్ట అమలు అవసరమని ఆయన స్పష్టం చేశారు.చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని, తల్లిదండ్రులకు ఈ అపారమైన దుఃఖాన్ని భరించే శక్తి కలగాలని ప్రార్థిస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధిత కుటుంబానికి తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఇదిలా ఉండగా, ఎన్టీఆర్ కాలనీలో ఇటీవల మరణించిన నంబురి శేషమ్మ (80) కు కిరణ్ కుమార్ నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ.2 వేల ఆర్థిక సహాయం అందజేసి, ఇలాంటి సమయంలో పరస్పరం ఆదుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహా నాయక్, గ్రామ అధ్యక్షుడు అక్కినపల్లి రమేష్, మాజీ సర్పంచ్ భూక్య దేవనాయక్, వార్డ్ సభ్యురాలు అజ్మీరా స్వప్న, సీనియర్ నాయకులు పెండం హేమాద్రి, బొల్లం శివ, కంపాటి వెంకట కృష్ణ, మునగాల వెంకన్న, కీర్తి రవి, ఇంద్ర రెడ్డి, లింగ రెడ్డి, సాదిక్, అమరారపు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## 60 మంది లబ్ధిదారులకు,రూ.60,06,960 లకల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్


బెస్ట్ వాయిస్,మిర్యాలగూడ:



ఆడబిడ్డలపెళ్లిళ్లు ఆర్థిక భారం కాకూడదనేకారణంతోమహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ ఆర్థిక సాయం అందిస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోమంగళవారం వేములపల్లి, మాడ్గులపల్లి మండలాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు 60,06,960 రూపాయల విలువ గల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కలగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సహాయం అందిస్తోందని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమపథకాలనుపారదర్శకంగా,పార్టీలకతీతంగాఅర్హులందరికీఅందజేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమం లో తహశీల్దార్ లు పావని సరోజ, హేమలత, ఎంపిడిఓ దండ జితేందర్ రెడ్డి,తోపాటు సర్పంచ్ లు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మండల బీజేపీ అధ్యక్షుడిగా అడుప రాజు ఎన్నిక

బెస్ట్ వాయిస్,వరంగల్:



వరంగల్ జిల్లాలోని భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట మండల నూతన అధ్యక్షుడిగా ఇల్లంద గ్రామానికి చెందిన అడుప రాజు నియామకమయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి అధికారికంగా ప్రకటన చేస్తూ, రాజుకు నియామక పత్రాన్ని మంగళవారం రోజున అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతమే లక్ష్యం అడుప రాజు ఈ సందర్భంగా అడుప రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి, జిల్లా అధ్యక్షుడు గంట రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వర్ధన్నపేట మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడతనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి,వర్ధన్నపేట బీజేపీ నాయకులు మైస రాము,ఇల్లంద శక్తి కేంద్రం ఇంచార్జ్ సట్ల అనిల్ గౌడ్,మూల రాము,సుల్తాన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పిండి వెంకట్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

- **మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

బెస్ట్ వాయిస్,మాడ్గులపల్లి:



మండలంలోని పాములపాడు గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు పిండి వెంకట్ రెడ్డి (90) అనారోగ్యంతో సోమవారం మృతి చెందడం జరిగింది. స్థానిక పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పార్టీ నాయకులతో కలిసి పాములపాడు గ్రామంలో వెంకట్ రెడ్డిమృతదేహం పై ఎర్రజెండకాయనివాళులర్పించారు. అనంతరం మృతుని ఉప సభ్యులను పరామర్శించి మాట్లాడుతూ యుక్త వయసు కానుంచి కమ్యూనిస్టు పార్టీకి ఎనలేని సేవ చేసిన వెంకట్ రెడ్డి ఎన్ని కష్టాలు వచ్చినా, ఎంతో నష్టపోయిన, రకరకాల రాజకీయ సమీకరణాలు జరుగుతున్న కడవరకు కమ్యూనిస్టుపార్టీని వీడకుండా పార్టీ కోసమే పనిచేసిన గొప్ప నాయకుడు నిరాడంబరుడు నిస్వార్థపరుడు అనునిత్యం పార్టీ ఎదుగుదల కోసం పనిచేసిన మహా నాయకుడు అనిఅన్నారు. పాములపాడు గ్రామంలో యాతం పాపి రెడ్డి తరువాతతనవారవారసుడిగా పిండి వెంకట్ రెడ్డి పార్టీని నిలబెట్టడంజరిగిందన్నారు.గ్రామాలలో ఇప్పటికీ ఇలాంటివి నీస్వార్థనాయకులుఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ బ్రతి కే ఉంటుందని ఎంతో మంది పాలకవర్గాలు మారిన పేద ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పనిచేస్తూ ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి వీరేపల్లి వెంకటేశ్వర్లు డబ్బికారు మల్లేశం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు రెముడాల పరుశరాములు పార్టీ మండల కమిటీ సభ్యులు తంగెళ్ల నాగమణి దేవి రెడ్డి అశోక్ రెడ్డి, శ్రీకర్ శాఖ కార్యదర్శి చింతచర్ల శ్రీను నాయకులు అలుగుబిల్లి వెంకటరెడ్డి బంటు రామచంద్ర చింతచెర్ల లింగయ్య గండ మల్ల పరుశరాములు రొయ్య బిక్షం ఎల్లుట్ల వెంకటయ్య అంతటి మంగమ్మ కోదాడ సోమయ్య కుటుంబ సభ్యులు పిండి ఇందిర అరుణ ఉమా తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయి

- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

బెస్ట్ వాయిస్,వరంగల్:



పోలీస్ అధికారులకు పదోన్నతులతో పాటు బాధ్యతలుకూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్, జనగామ ఏ.ఎస్పీగాలు పనిచేస్తూ పరిపాలన విభాగం అదనపు ఎస్పీలుగా పదోన్నతులపై బదిలీపై వెళ్తున్న ఏ.ఎస్పీలు, శుభం ప్రకాష్, చేతన్ నితిన్‌లను మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. అనంతరం వరంగల్, జనగామ జిల్లాలకు చెందిన డిసిపిలు, ఎసిపిలు, ఇతర పోలీస్ అధికారులు బదిలీపై వెళ్తున్న ఇరువురు ఏ.ఎస్పీలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పదోన్నతిపై బదిలీపై వెళ్తున్న ఇరువురు అధికారులకు అభినందనలు తెలియజేస్తూ ఇరువురు అధికారులు అప్పగించిన పనులు సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, నేరాల నియంత్రణలో వారి ప్రత్యేకత చాటుకున్నారని, అదే విధంగా శాంతి భద్రత విషయంలో ఇరువురు అధికారులు సంబందిత అధికారుల సమన్వయంతో పనిచేస్తు చక్కటి ఫలితాలను రాబట్టగలిగారని, అదే విధంగా వీరు తీసుకున్న నిర్ణయాలతో ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు, ప్రజల అభిమానాన్ని సంపాదించారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో డిసిపిలు అంకిత్‌కుమార్, రాజమహేంద్రనాయక్, ధార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనీషా నేహ్రా, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, శ్రీనివాస్‌తో పాటు, సంబంధిత డివిజన్లకు చెందిన ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, సబ్`ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# భారీ హాష్ ఆయిల్ స్మగ్లింగ్ రాకెట్ బస్ట్

- **నలుగురు అరెస్టు, రూ.2.5 కోట్ల మాల స్వాధీనం**

బెస్ట్ వాయిస్,వరంగల్:



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు ఎప్పుడూ లేని విధంగా భారీ స్థాయిలో హాష్ ఆయిల్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు ఛేదించారు. డ్రగ్ కంట్రోల్ విభాగం, క్యాట్ పార్టీ, ఇంతేజార్‌గంజ్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో నలుగురు నిందితులను అరెస్టు చేసి, సుమారు రూ.2 కోట్ల 50 లక్షల విలువ గల 20 కిలోల హాష్ ఆయిల్‌తో పాటు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు అయిన నిందితులు హంటల్ సన్ను (23), హంటల్ సన్యాసి (23), కండెల చిన్నబాబు (56), కృష్ణ హంటల్ (56) కాగా, మరో నిందితుడు కిలో పాండు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠా ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారితో ఏర్పడి, గంజాయి సాగు నుండి హాష్ ఆయిల్ తయారీ వరకు వ్యవస్థీకృతంగా నేర కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది.ఈ కేసుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వెల్లడిస్తూ, ప్రధాన నిందితుడు హంటల్ సన్ను తన స్వగ్రామంలో గంజాయి మొక్కలను పెంచుతూ, వాటిని ఇతర నిందితుల సహాయంతో విక్రయించేవాడని తెలిపారు. అయితే గంజాయి అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో, హాష్ ఆయిల్ తయారీ వైపు మళ్లారని చెప్పారు.పరారీలో ఉన్న కిలో పాండు సూచనలతో ప్రత్యేక పరికరాల సహాయంతో గంజాయి మొక్కల నుండి సుమారు 40 కిలోల హాష్ ఆయిల్‌ను తయారు చేసినట్లు పోలీసులు తెలిపారు. అందులో 20 కిలోలు పాండు తీసుకోగా, మిగిలిన 20 కిలోలను నిందితులు తమ వద్ద ఉంచుకుని, ముంబైలో విక్రయించేందుకు ప్రణాళిక రచించారు.ఈ నెల 19వ తేదీ అర్ధరాత్రి ఆంధ్రప్రదేశ్‌లోని తుని రైల్వే స్టేషన్ నుండి కోనార్క్ రైలులో ముంబైకి బయలుదేరిన నిందితులు, వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారని అనుమానం రావడంతో అక్కడే దిగిపోయారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని రైల్వే గూడ్స్ షెడ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా హాష్ ఆయిల్ బయటపడింది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న కిలో పాండు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా ఈ రాకెట్‌కు సంబంధించి మరింత సమాచారం సేకరిస్తున్నారు.భారీ స్థాయిలో హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకుని నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ బృందాన్ని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ ఆపరేషన్‌లో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, ఏసీపీలు జితేందర్ రెడ్డి, జానీ నర్సింహులు, డ్రగ్ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్ వై. సతీష్, ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ షూకూర్, ఎస్‌ఐలు సందీప్, తేజ తదితరులు కీలక పాత్ర పోషించారు.



# మాధవరెడ్డి చిత్రపటానికి బార్ అసోసియేషన్ ఘన నివాళి

బెస్ట్ వాయిస్,మిర్యాలగూడ:

మిర్యాలగూడ కోర్టు సముదా యంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం దివంగత న్యాయవాది, విద్యావేత్త పాశం. మాధవరెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. పవన్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ లు మాధవ రెడ్డి చిత్రపటానికి పూలమాల లువేసినివాళులర్పించారు.అనంతరం బార్ అసోసియే షన్ హాల్ లో జరిగిన సంతాప సభలో మాధవరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసిన్యాయ వాదులుశ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య మాట్లాడుతూ ఎంఏ, ఎల్ ఎల్ బి పూర్తి చేసి, ఇంగ్లీష్ లెక్చరర్ గా, సుధా హైస్కూల్ వ్యవస్థా పకులుగా విద్యారంగంలో విశేష సేవలు అందించారని కొనియాడారు. న్యాయవాద వృత్తి లోనూ ఆయన క్రమ శిక్షణతో మెలిగేవారని గుర్తు చేసుకున్నారు. సీనియర్, జూనియర్, మహిళ న్యాయ వాదులు మంద సైదులు, మేక కుమార్ రెడ్డి, నేతిసత్యనారా యణ, టి.రాములు, ఇసారం కరుణాకర్,డి.రాజశేఖర్ నాయక్,వై.చంద్రశేఖర్ రెడ్డిలు మాధవరెడ్డి తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం న్యాయ వాద లోకానికి విద్యా రంగానికి తీరని లోటని మాధవ రెడ్డి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# మిర్యాలగూడ డి ఎస్ పి గా ఆనందరెడ్డి

బెస్ట్ వాయిస్,మిర్యాలగూడ:



మిర్యాలగూడ డి ఎస్ పి కె.రాజశేఖర్ రాజు హైదరాబాద్ సిఐడి విభాగానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వికారాబాద్ ఇంటిలిజెన్స్ డి ఎస్ పి గా పనిచేస్తున్న తుమ్మ.ఆనందరెడ్డి మిర్యాలగూడ నూతన డి ఎస్ పి గా బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి ఈ నెల 20న ఆదేశాలు జారీ చేశారు. తుమ్మ ఆనంద రెడ్డిగతంలో మిర్యాలడ,ఎస్ ఐ గా ఆ తరువాత పదోన్నతి పొందిన అనంతరం మిర్యాలగూడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేశారు. అంతే కాకుండా హాలియా ఎస్ ఐ దేవరకొండ డిఎస్ పి గా పని చేశారు.

## ఉదయం7నుండి,10:30గంటల వరకు
# విద్యుత్ సరఫరకు అంతరాయం

- **డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి**

బెస్ట్ వాయిస్,మిర్యాలగూడ:




మిర్యాలగూడ మండలం టిక్యాతండ 220/132/33కెవి ట్రాన్స్ కో సబ్ స్టేషన్ లో మరమ్మత్తు పనులు జరుగు తున్నందున 33/11 కెవి ఆర్సిగూడెం, 33/11KV మిర్యాలగూడ పట్టణ సబ్ స్టేషన్, 33/11కేవీ ఇందిరమ్మ కాలనీ సబ్ స్టేషన్ 33/11కేవీ ఈదులగూడెం, 33/11కేవీ ఎఫ్సీఐ సబ్ స్టేషన్ ల పరిది లోని అన్ని ఫీడర్లకు బుధ వారం ఉదయం 7:00 గంటల నుండి 10:30 గంటల వరకు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని ఏడుకోట్లతండ, ఆర్సిగూడెం, బైపాస్, యాద్గార్ పల్లి ఏజీఎల్, బంగారుగడ్డ, సీతారాంపురం, డాక్టర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డ్, అశోక్ నగర్, శాంతినగర్, గాంధీనగర్, హనుమాన్ పేట, వాసవినగర్, అశోక్ నగర్, కృష్ణా మానసకాలనీ, ఇందిరమ్మ కాలనీ, విద్యానగర్, కాల్వగట్టు, వాల్యతాండ, అగ్రి గోల్డ్, ఈదులగూడెం, శ్రీనగర్ కాలనీ, యాద్గారి పల్లి, ఏజ్ఎల్ఉట్లపల్లి,ఇండస్ట్రియల్ , ఈదులగూడెం, చైతన్య నగర్,రాంనగర్,కలలవాడ, రాజీవ్ నగర్, భాగ్యనగర్ కాలనీ,తాళ్లగడ్డ, శాబునగర్, ఇస్లాంపురం, ప్రకాశనగర్, బాపూజీనగర్, ఎఫ్సీఐ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా సప్లై నిలిపివేయడం జరుగుతుందని , గృహ, వాణిజ్య, ఇండస్ట్రియల్ వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి ,అధికారు లకు సహకరించాలని కోరారు.



# కొత్త వాడ అంగన్వాడిలో గ్రాడ్యుయేషన్ డే

బెస్ట్ వాయిస్,వరంగల్:

వరంగల్ తూర్పు నియోజకవర్గం 23 వ డివిజన్ కొత్తవాడలోని అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి పాల్గొని. అంగన్వాడి సెంటర్లో పూర్వ ప్రాథమిక విద్య అభ్యసించిన పిల్లలు . పాటలు మరియు కథలు పాడుచుండగా వీక్షిస్తూ . అంగన్వాడీ కేంద్రంలో విద్య పూర్తి చేసుకున్న పిల్లలని ప్రాథమిక పాఠశాలలో మెరుగైన విద్య కోసం చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడారు జరిగింది. అనంతరం పిల్లలకి సర్టిఫికెట్లు అందించి పిల్లలకి ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి. అంగన్వాడి కేంద్రం టీచర్ ఎం.సుజాత పాల్గొని గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.



# ఆడబిడ్డలకు వరం 'కళ్యాణలక్ష్మి'

- **సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు**

బెస్ట్ వాయిస్,హైదరాబాద్:

ఆడబిడ్డల పెళ్లి ఆ కుటుంబానికి ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తూ ఆర్థికంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటోందని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యాసభ సభ్యులు వి. హనుమంతరావు అన్నారు. మంగళవారం అంబర్ పేట నియోజకవర్గంలో 400 మంది లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్ లను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, కాంగ్రెస్ నేతలు రోహిన్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్ లతో కలిసి ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాల కింద ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేత, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు మాట్లాడుతూ.... ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాల్లో కళ్యాణ లక్ష్మితో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగు నింపుతుందని అన్నారు. అన్ని రంగాల్లో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న పేదల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆహర్నిశలు పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పని చేయని స్టేట్ బ్యాంక్ ఏటియం


- **వినియోగదారుల ఇబ్బందులు**

బెస్ట్ వాయిస్,హన్మకొండ:




హన్మకొండ బస్టాండ్ రోడ్డులో ఉన్న స్టేట్ బ్యాంక్ ఏటియం గత పది రోజులుగా పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసరంగా డబ్బులు తీసుకోవడానికి ఏటియం వద్దకు వచ్చే వినియోగదారులు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రత్యేకంగా వృద్ధులు, దినసరి కూలీలు, చిన్న వ్యాపారులు నగదు కోసం ఏటియంపై ఆధారపడే పరిస్థితిలో ఉండగా, ఏటియం పనిచేయకపోవడం వారికి మరింత ఇబ్బందిని కలిగిస్తోంది. సమీపంలో ఉన్న ఇతర ఏటియంలకు వెళ్లాల్సి రావడంతో సమయం, డబ్బు వృథా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, వెంటనే ఏటియంను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.





# తీన్మార్ మల్లన్నతోనే బహుజన రాజ్యం సాధ్యం

- **టీఆర్పీ నాయకుల ధీమా**
- **ఇందిరా పార్క్ మహా ధర్నాకు భారీగా తరలిరావాలి: టీఆర్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్**

బెస్ట్ వాయిస్,హన్మకొండ:

తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) హన్మకొండ జిల్లా ముఖ్య నాయకుల స్థాయి సమావేశం మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, రాబోయే ఎన్నికలపై సమగ్రంగా చర్చించారు.ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కీలక సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ టీఆర్పీ పేదల, బలహీన వర్గాల పక్షాన పోరాడే పార్టీ అని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. కార్యకర్తలే పార్టీ బలమని, వారి కృషి ద్వారానే పార్టీ రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం అవుతుందని తెలిపారు.ఈనెల 26న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల దోపిడీకి ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయి వరకు విస్తరించేందుకు నాయకులు కృషి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించాలని కోరారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బహుజన రాజ్యం స్థాపన తప్పదని ధీమా వ్యక్తం చేశారు. సంప్రదాయ రాజకీయ పార్టీల అవినీతి, కుటుంబ పాలనకు ప్రత్యామ్నాయం టీఆర్పీనేనని తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రతి కార్యకర్త పనిచేస్తే పార్టీ లక్ష్యాలు త్వరగా సాధ్యమవుతాయని చెప్పారు.

రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల్లో టీఆర్పీ శక్తిని ప్రదర్శించేందుకు ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని అన్నారు. త్వరలోనే హన్మకొండ జిల్లా వ్యాప్తంగా మండల కమిటీల నియామకాన్ని పూర్తి చేసి, పార్టీ నిర్మాణాన్ని మరింత బలపరుస్తామని తెలిపారు. గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు మల్లికార్జున శర్మ మాట్లాడుతూ నగరంలోని సగానికి పైగా డివిజన్లలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేశామని చెప్పారు. త్వరలో మిగిలిన డివిజన్లలో కూడా పార్టీ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సత్యనారాయణ మాట్లాడుతూ బీసీ ప్రభుత్వ ఉద్యోగుల లెక్కింపు ప్రక్రియ పూర్తికి చేరుకుందని, బీసీల హక్కుల సాధనలో పార్టీ కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. మహిళా అధ్యక్షురాలు బాలినే లక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో మహిళలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని, వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు మాట్లాడుతూ మే నెల రెండో వారానికి హన్మకొండ జిల్లా పూర్తి స్థాయి కార్యవర్గం ఎంపికతో పాటు మండల కమిటీల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. జూన్ 2 నుండి పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త పాదయాత్రను విజయవంతం చేసేందుకు జిల్లా నాయకత్వం సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండాల సంపత్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి పోలు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ మార్త శ్రీనివాస్, భద్రకాళి రమణ, మెరుగు భరద్వాజ్, బాల్నే మోహన్, రంజిత్, ఐలయ్య, కిషోర్, రాజు, నరేందర్, ముడారి రమేష్, విజయ్, అరుణ్, రాధిక, సుమతి, కోరుకొప్పుల సమ్మయ్య, చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాత విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ధరిత్రీ దినోత్సవ వేడుకలు



బెస్ట్ వాయిస్,వరంగల్:

ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా హసన్‌పర్తి కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పర్యావరణ అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ భూమాత మనకు జీవనాధారం అని, ఎన్ని జన్మలు ఎత్తినా నేలతల్లి రుణం తీర్చలేమని పేర్కొన్నారు. ఒక్కొక్కరు ఒక్క మొక్క నాటితే పుడమి తల్లి ఆయుష్షును పెంచగలమని చెప్పారు. ఈ సంవత్సరం ధరిత్రీ దినోత్సవం థీమ్ “మన శక్తి – మన గ్రహం” అనే అంశంపై ప్రపంచ దేశాలు దృష్టి సారిస్తున్నాయని తెలిపారు. 2030 నాటికి పరిశుభ్రమైన విద్యుత్ వినియోగాన్ని మూడు రెట్లు పెంచే దిశగా పునరుత్పాదక శక్తి వనరులను అభివృద్ధి చేయాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్లాస్టిక్ అధిక వినియోగం, అడవుల నరికివేత కారణంగా వాతావరణంలో హానికర వాయువులు పెరిగి గ్లోబల్ వార్మింగ్ తీవ్రత పెరుగుతోందని చెప్పారు. దీనివల్ల మానవులతో పాటు జంతువులు, పక్షులు కూడా ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ అసమతౌల్యం కారణంగా అకాల వర్షాలు, తుఫానులు, భూకంపాలు పెరుగుతున్నాయని, దీని ప్రభావం వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా పడుతోందని వివరించారు.అలాగే గ్రీన్ హౌస్ ప్రభావం వల్ల ఓజోన్ పొరలో రంధ్రాలు ఏర్పడి సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమిపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. దీని కారణంగా చర్మ వ్యాధులు, డీహైడ్రేషన్, విషజ్వరాలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని హెచ్చరించారు.పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా చెట్ల నాటకం, సంరక్షణ, ర్యాలీలు, కరపత్రాల ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాస్కులు ధరించి ప్లాస్టిక్ వ్యతిరేక సందేశాలతో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ సీసాలతో తయారు చేసిన హారాలు ధరించి “ప్లాస్టిక్ భూతం నిర్మూలించాలి” అనే నినాదాలతో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.కార్యక్రమం ముగింపులో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని, చెట్లు నాటుతూ వాటిని సంరక్షిస్తామని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గిస్తామని ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీ నారాయణతో పాటు ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ వెంకట్, పి వెంకటేశ్వర్లు, ఈ ప్రవీణ్, వై అరుణ, సిహెచ్ సంధ్య, సుచిత్ర, సరిత, సబిహా, ప్రవళిక, మౌనిక, జి సంధ్య, లావణ్య, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.





# యువతకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

బెస్ట్ వాయిస్,తొర్రూరు:
ప్రస్తుత కాలంలో యువతకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెరుగుతున్న సాంకేతిక విజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని యువతకు అవగాహన కల్పించేందుకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఏర్పాటు చేశామని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా కోచింగ్ సెంటర్ కు వెళ్లలేని పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకునేందుకు ఫిర్యాదుల బాక్సులు కూడా ఏర్పాటు చేస్తున్నామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

తొర్రూరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎండలు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో వివిధ పనుల నిమిత్తం మున్సిపాలిటీకి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు ఎండల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేసే కుట్ర మానుకోవాలి

- తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ

బెస్ట్ వాయిస్,హైదరాబాద్:
విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేసే కుట్రను ప్రభుత్వం వెంటనే మానుకోవాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం కాచిగూడలో విద్యార్థి నేతలు సంజయ్ (ఓయు), ఉమేష్ (వెటర్నిటి), వంశీ (అగ్రికల్చర్) పాపారావు (తెలంగాణ), మహేందర్ (కాకతీయ), అజయ్ (నిజాం), రాకేష్ (సెంట్రల్ యూనివర్సిటీ) తో కలిసి ఆయన మాట్లాడుతూ... ఫీజులు కట్టలేక విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, మానసిక వేదనకు గురవుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల



చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కాలేజీ యాజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని అంటున్నాయని, ఇటు కాలేజీ యాజమాన్యల ఒత్తిడి, అటు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మధ్య పేద విద్యార్థుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు జీతాలు ప్రతి నెలా వేల కోట్లు మంజూరవుతున్నా, విద్యార్థుల పీజు రియంబర్స్ మెంట్ బిల్లులు మాత్రం మంజూరు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తిరగబడితే ప్రభుత్వాలే కూలిపోయే పరిస్థితి ఉంటుందని ఆ పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి రాకూడదని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తే విద్యార్థి ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# కేజీబీవీ గురుకులం నందు హెచ్పివి వ్యాక్సినేషన్

బెస్ట్ వాయిస్,ఆత్మకూర్:
ఆత్మకూర్ మండలకేంద్రంలో ని కేజీబీవీ గురుకులం నందు హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆదికారి స్పందన మాట్లాడుతూ 14 సంవత్సరాల భాలికలకు గర్భషాయ ముఖాద్వారా కాన్సర్ రాకుండా వాక్సిన్ పనిచేస్తుందని పిల్లల తల్లిదండ్రుల అంగీకారం తో వేయడం జరుగుతుందని, వ్యాక్సిన్ ప్రాముఖ్యతనూ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వాసవి, ఉపాధ్యాయురాలు,ఏఎన్ఎం అశ్విని, ఆశలు,విద్యార్థులు పాల్గొన్నారు.





# టిబి ముక్త అభ్యాస్ క్యాంపు కార్యక్రమం

బెస్ట్ వాయిస్,ఆత్మకూర్:
ఆత్మకూరు మండలంలోని కొత్తగట్టు, మల్కపేట గ్రామాలలో 99 రోజుల ప్రణాళిక లొ భాగంగా జిల్లా అధికారుల అదేశానుశారము టీబీ ముక్తా అభియాన్ క్యాంపు నిర్వహించారు. అందులో భాగంగా క్యాంపు నందు జనరల్ ఓపి 56, బీపీ 19,షుగర్ 10,ఓల్డ్ టీబీ 2 పరీక్షించి హ్యాండ్ మొబైల్ ఎక్రే మిషన్ ద్వారా 32 ఎక్రేలు లు తీసి మందులు పంపిణి చేశారు ఈ క్యాంపు కార్యక్రమంలో డాక్టర్ కె నర్సింగరావు, పిడిఎమ్ఓ, సిహెచ్ఓ ఖలీం,జూనేది, సాంబయ్య సర్పంచ్ లు బుస పద్మ, శ్రీజ, ఉప సర్పంచ్ బుస శివ, ఏఎన్ఎమ్స్ ఎల్లమ్మ,ఉమ, రేడియోగ్రాఫర్ ప్రభాకర్,సెక్రటరీలు కళ్యాణి,రాజు, ఆశలు లత, నాగమణి,సంధ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ దేవత, బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న అరూరి

బెస్ట్ వాయిస్, పర్వతగిరి:
పర్వతగిరి మండలం పరిధిలోని చెరువుకొమ్ము తండా (సీకే తండా) గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువుకొమ్ము తండా గ్రామంలో సంప్రదాయబద్ధంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న బొడ్రాయి పండుగలో గ్రామస్తులతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి-సౌభాగ్యాలు కలగాలని కోరుకున్నారు. గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెంది, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్

బెస్ట్ వాయిస్, పర్వతగిరి:
సంక్షేమ వారోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 20 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రతిభ ఉత్సవాలు, వ్యాసరచన పోటీలు, వీధి నాటకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్వతగిరి కేజీబీవీని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సందర్శించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న పోటీలు, విద్యా సదుపాయాలు, వసతి, ఆహార నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి అభ్యాస స్థాయి, సమస్యలను తెలుసుకుని, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పోషకాహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం క్రీడలు, సహ పాఠ్య కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ పుష్పలతతో పాటు హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల్లో చదువు, క్రీడలు, పాటలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



బెస్ట్ వాయిస్,పర్వతగిరి:

పర్వతగిరి మండలం సోమారం గ్రామానికి చెందిన తోపుచర్ల రాంచందర్ (41) ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, మృతుడు రామచందర్ ఇటీవల కాలంలో ఆర్థిక సమస్యలతో తీవ్రంగా మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన తల్లి వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుడి తమ్ముడు తోపుచర్ల ప్రవీణ్ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.



# రేషన్ డీలర్ తండ్రి కుటుంబాన్ని పరామర్శించిన డీలర్లు

బెస్ట్ వాయిస్, పర్వతగిరి:

కల్లెడ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ నవీన్ చంద్ర తండ్రి దాడి బిక్షపతి నిన్న రాత్రి గుండె పోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు మరియు రేషన్ డీలర్లు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఉంచి బిక్షపతి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.

# ఫ్లెక్సీలు, పటాకులపై నియంత్రణ

బెస్ట్ వాయిస్, పర్వతగిరి:




పర్వతగిరి గ్రామపంచాయతీ శాంతి భద్రతలు, పరిశుభ్రత కోసం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి అని కార్యదర్శి రఘు, సర్పంచ్ చీదురు శంకర్ తెలిపారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా బర్త్‌డేలు, వ్యక్తిగత వేడుకల్లో పటాకులు పేల్చడం నిషేధిస్తూ, ఉల్లంఘిస్తే 2వేలు జరిమానా విధిస్తామని తెలిపారు. గ్రామంలో శాంతి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు సహకరించాలని కోరారు.

# ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

బెస్ట్ వాయిస్ రేవల్లి వనపర్తి :




వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాడల పర్వతాలు, కేశంపేట సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్, వల్లెపు రమేష్, లింగస్వామి తదితరులు మాదాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాబిన్‌లో శాలువాలు, పూల బొకేలు అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్
- కొనుగోలు కేంద్రాల ప్రారంభం



బెస్ట్ వాయిస్,పర్వతగిరి:

మండలంలోని రావూరు, అన్నారం గ్రామాల్లో సెర్ప్ (ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజ్ డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా సమైక్య కోశాధికారి స్వప్నలతో కలిసి ప్రారంభించారు.

**- రైతులకు గిట్టుబాటు ధర లక్ష్యం**

రైతులకు న్యాయమైన ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. దళారి వ్యవస్థను నిర్మూలించేందుకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వం 'ఏ గ్రేడ్'కు ₹2389, 'కామన్ గ్రేడ్'కు ₹2368 గిట్టుబాటు ధరలను ప్రకటించినట్లు వివరించారు.

**- నాణ్యత ప్రమాణాలు – రైతులకు సూచనలు**

నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రైతులు తాలు, మట్టి, గడ్డి లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రపరిచిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలకు తీసుకు రావాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగ పద్మజ, సివిల్ సప్లై డీఎం సంధ్యారాణి, అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఇతర అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.





# టీజీడీఏకు కొత్త నాయకత్వం

- అధ్యక్షుడిగా డా.అంబి శ్రీనివాస్ ఎంపిక

బెస్ట్ వాయిస్,వరంగల్:

కాకతీయ మెడికల్ కాలేజ్ (కేఎంసీ) పరిధిలోని తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజీడీఏ) 2026-28 కాలానికి జరిగిన ఎన్నికలు సాఫీగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో డా.అంబి శ్రీనివాస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.సంస్థ ప్రధాన కార్యదర్శిగా డా. బి.చిన్నికృష్ణ, ఖజాంచీగా డా. చాడ రమేష్ బాధ్యతలు చేపట్టారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగి, అన్ని పదవులు ఏకగ్రీవంగా భర్తీ కావడం విశేషం.ఈసారి ఎన్నికల్లో 18 స్థానాలు ఉండగా, ప్రతి స్థానానికి ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో పోటీ అవసరం లేకుండానే ఎన్నికలు పూర్తయ్యాయి. విభాగాల వారీగా కూడా సభ్యుల ఎంపిక జరిగిందని నిర్వాహకులు తెలిపారు.జనరల్ కౌన్సిల్ సభ్యులుగా డా. బి. అశోక్ కుమార్, డా. మురళి, డా. జె. సురేందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డా. వి. సమ్మయ్య, డా. కె. మురళి, డా. ఎన్. సునీల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ కమిటీలో డా. బి. రమేష్ చంద్ర, డా. కె. రజని, డా. మంజునాథ్, డా. ఎ. మురళీకృష్ణ, డా. వి. వాసుప్రకాశ్, డా. జి. ప్రసన్న కుమార్ తదితరులు చోటు దక్కించుకున్నారు.ఎన్నికలను రిటర్నింగ్ అధికారి డా. కె. రామకుమార్ రెడ్డి పర్యవేక్షించగా, ఎన్నికలు పారదర్శకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా పూర్తయ్యాయని తెలిపారు.కొత్తగా ఏర్పడిన కమిటీ వైద్యుల హక్కుల కోసం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

# రొయ్యూరులో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

- నిరుపేద ప్రజల కల సాకారం చేస్తున్న ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇళ్లును ప్రారంభిస్తున్న సర్పంచు అర్జున్

బెస్ట్ వాయిస్, ఏటూరునాగారం :



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి మంగళవారం ఘనంగా గృహ ప్రవేశాలు రొయ్యూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ఇండ్లలో పాలు పొంగించుకుని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు సొంత ఇల్లు నిర్మాణం ఒక కలగా ఉండేదని,అది నేడు ఇంటి నిర్మాణం పూర్తి చేయడంతో కల సాకారం కావడం ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి గూడునీడ కల్పించిన మంత్రి ధనసరి అనసూయ (డాక్టర్ సీతక్క)కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. "పేదల కలలను నిజం చేసింది కాంగ్రెస్ పార్టీ" అంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ సోదరి రామయ్య, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోచయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దోంగిరి మధుబాబు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు గజ్జల అంకుల్, సోదరి దుర్గారావు, జిమిడా రవి, జోడే నర్సయ్య, పగిడి నర్సయ్య, కారోబార్ శంకర్, ఆకుదారి రమేష్, దోంగిరి రాంబాబు, గట్టయ్య, వరలక్ష్మి . ఇంటి యజమాని తల్లాడి పగిడయ్య కమల.తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగి, స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన పొందింది.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే దాన్యం కొనుగోళ్లల్లో అలసత్వం

- **లారీలు రాకపోవడంతో మండుటెండల్లో పడి గాపులు కాస్తున్న మొక్కజొన్న రైతులు**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య**

బెస్ట్ వాయిస్ పాలకుర్తి



ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య అన్నారు.మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ మార్కెట్ యార్డులోని సిపిఎం ఆధ్వర్యంలో రైతులు పండించిన మక్కలను కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సిపిఎం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు ముందు ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా అహల్య పాల్గొని మాట్లాడుతూ" ఏప్రిల్ నెలలో పాలకుర్తిలో మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసి సుమారుగా 20 రోజులు గడుస్తున్నప్పటికీ 12,000 కింటాలు మాత్రమే కాంటా పెట్టారని వాటిని గోదాం కు తరలించడం లారీలు రాకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తెచ్చి రోజులు గడుస్తున్న అధికారులు పట్టించుకోక పోవడం దారుణం అన్నారు.రాత్రి వేళల్లో పందుల బెడద పగలు కోతుల బెడదతో రైతులు పడిగాపులు పడుతున్నారని మండలంలో సుమారుగా రైతులు 9000 ఎకరాలు సాగు చేసి రెండు లక్షల 69,500 కింటాలు మక్కాలు పంట సాగు చేశారని మండల కేంద్రంలో పాలకుర్తిలో మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం వల్ల కొడకండ్ల దేవరుప్పుల మండలాల నుండి రైతులు మొక్కలు అమ్ముకోవడానికి పాలకుర్తి కి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్లోకి తరలించిన దాన్యం కాంటా కాక లారీలు లేక రోజులు ఎదురు చూసి బయటికి తీసుకెళ్లి ప్రైవేటు వ్యాపారస్తులకు 1800 1900 రూపాయలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోయారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 2400 రూపాయలు అందే విధంగా చూడాలని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఐకెపి కేంద్రాలను మండలంలోని అన్ని గ్రామాలలో ప్రారంభించాలని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని మొక్కజొన్న కేంద్రాలను మండలంలోని అదనంగా రెండు మూడు కేంద్రాలను ఏర్పాటు చేసి పాలకుర్తిలో కొనుగోలు సెంటర్ లలో కొనుగోలు వేగవంతం చేయాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మండల కమిటీ సభ్యులు సోమసత్యం మాసంపల్లి నాగయ్య సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు వివిధ గ్రామాల నాయకులు పనికర భాస్కర్ చిక్కుడు వెంకన్న కాకర్ల రమేష్ యాకయ్య కె చిన్న సోమయ్య ఎం కన్నా బి వెంకన్న జి సోమ నర్సయ్య జి మాధవి కే ఎల్లమ్మ, తో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# డా. కొలిశెట్టి నరేష్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

బెస్ట్ వాయిస్, ఎనకూర్ (ఖమ్మం):



ఖమ్మం జిల్లా ఏనుకూరు మండలంలోని గాయత్రి హాస్పిటల్ & హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధినేత, గ్రామీణ వైద్యులు డా. కొలిశెట్టి నరేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గార్లొడ్డు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు డా. నరేష్‌కు శాలువా కప్పి, స్వీట్లు తినిపిస్తూ అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆయన అందిస్తున్న సేవలను వారు కొనియాడారు.డా. నరేష్ ఎన్నో సంవత్సరాలుగా నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఏనుకూరు మండలంలోని కొత్త మేడిపల్లి గ్రామంలో 100 కుటుంబాలకు ఉచిత వైద్యం, మందులు, రక్తపరీక్షలు అందిస్తున్నారు. అదేవిధంగా పేద విద్యార్థులకు పుస్తకాలు, అవసరమైన సౌకర్యాలు కల్పించడమే కాకుండా, ఇటీవల ఇద్దరు విద్యార్థులకు ఎంబీబీఎస్ చదువుల కోసం ఒక్కొక్కరికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.కరోనా సమయంలో కూడా ఆయన చేసిన సేవలు విశేషం. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల బంధువులకు భోజనాలు అందించడమే కాకుండా, ఏనుకూరు మండలంలోని నిరుపేద కుటుంబాలకు ఆహారం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అప్పటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ చేతుల మీదుగా 500 మందికి భోజనం, బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు, మల్టీవిటమిన్ మందులు అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, డా. నరేష్ సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఆయన ఇలాగే సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తూ మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళల భద్రతపై అవగాహన సదస్సు

- **టీ-సేఫ్ యాప్ వినియోగంపై సూచనలు**

బెస్ట్ వాయిస్,వరంగల్:



మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు హన్మకొండలోని రామప్ప కోచింగ్ సెంటర్‌లో క్రైమ్ ఏసీపీ సదయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ సదయ్య మాట్లాడుతూ, నేటి సమాజంలో నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాగ్రత్తగా వ్యవహరిస్తే మహిళలపై జరిగే నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. సోషల్ మీడియా వినియోగంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరమని ఆయన తెలిపారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి వేదికల్లో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఒంటరిగా ప్రయాణించే సమయంలో “టీసేఫ్” యాప్‌ను వినియోగించాలని, దాని ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని చెప్పారు.ఉద్యోగాలు చేసే మహిళలు తమ కార్యాలయాల్లో అనుచితంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత విషయాలు పంచుకోవద్దని సూచించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీమ్ పోలీసులను సంప్రదించాలని పిలుపునిచ్చారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే షీ టీమ్‌కు సంబంధించిన వాట్సాప్ నంబర్ల ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరించి, బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామప్ప కోచింగ్ సెంటర్ చైర్మన్ ఐలి చంద్రమౌళి, షీ టీమ్ సీఐ సుజాత, ఎస్ఐ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు

- **జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందం**

బెస్ట్ వాయిస్, జనగామ::

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందం స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా టిఆర్పి శ్రేణులు ఈ సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొంటాయని ఆయన తెలిపారు. జనగామ జిల్లాలో సమ్మెను విజయవంతం చేస్తామని, కార్మికుల పక్షాన నిలబడతామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కట్ల సదానందం మాట్లాడుతూ కార్మికుల దుస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాటల్లో..ఆర్టీసీ కార్మికులు రేయింబవళ్లు కష్టపడుతూ, తమ రక్తాన్ని చెమటగా మార్చి సంస్థను కాపాడుతున్నారు. ప్రజలను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే వారధి కార్మికులు. అటువంటి కార్మికుల న్యాయమైన 32 డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శించడం దుర్మార్గం. కార్మికులకు కనీస సౌకర్యాలు లేకపోయినా, పని ఒత్తిడితో సతమతమవుతున్నా, కేవలం సంస్థ బాగుండాలనే తపనతో వారు పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ ముదిరాజ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బబ్బులు మరియు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సమస్యలకు పరిష్కారం

- **ఎన్ఎస్‌యూఐ నేత బొల్లం నితిన్ జోక్యం**

బెస్ట్ వాయిస్,నర్సంపేట:



నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలోని బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్ఎస్‌యూఐ జోక్యంతో పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి.కాలేజీ యాజమాన్యం సంబంధం లేని ఫీజుల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తోందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపించారు. ఫీజులపై వివరణ కోరిన తల్లిదండ్రులతో యాజమాన్యం అనుచితంగా ప్రవర్తించిందని,వారి ప్రశ్నలను పట్టించుకోలేదని బాధితులు తెలిపారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు ఎన్ఎస్‌యూఐ వరంగల్ జిల్లా నాయకుడు బొల్లం నితిన్‌ను ఆశ్రయించారు. విషయం తెలిసిన వెంటనే ఆయన కాలేజీకి చేరుకుని యాజమాన్యాన్ని నిలదీశారు. విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, ఫీజుల విషయంలో పూర్తి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌యూఐ జోక్యంతో కాలేజీ యాజమాన్యం స్పందించి,విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అంగీకరించింది.అనవసర ఫీజులపై పునర్విచారణ చేస్తామని హామీ ఇచ్చినట్లు నితిన్ తెలిపారు.ఈ సందర్భంగా బొల్లం నితిన్ మాట్లాడుతూ, విద్యార్థులపై ఎలాంటి అన్యాయం జరిగినా తాము మౌనం వహించబోమని,వారి హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.విద్యార్థుల సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు సాగడంతో తల్లిదండ్రులు, విద్యార్థులు ఎన్ఎస్‌యూఐ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 2వ రోజు నిరాహారదీక్షకు ఎంఐఎం మద్దతు

బెస్ట్ వాయిస్ రేవల్లి వనపర్తి :



పెబ్బేరు పట్టణంలోని శుభాష్ చౌరస్తాలో ప్రధాన రహదారి విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులు చేపట్టిన రెండో రోజు నిరాహారదీక్షకు ఎంఐఎం పార్టీ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమానికి పెబ్బేరు మండల ఎంఐఎం అధ్యక్షుడు ఎం.డి. ఆఫ్రోజ్ హాజరై బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించే వరకు ఎంఐఎం పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని తెలిపారు. వారి సమస్యను పార్టీ అధినేతల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని చెప్పారు.



# అమడబాకులలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బెస్ట్ వాయిస్ రేవల్లి వనపర్తి ;

కొత్తకోట మండలంలోని అమడబాకుల గ్రామం లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లేపాగు ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ బాలరాజు, సత్యరెడ్డి, రంగారెడ్డి, ఉపసర్పంచ్ బాలరాజ్, బొందల ప్రశాంత్ రానా, పావని తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులుగా డి రవిప్రసాద్ నియామకం

- **బాధ్యతల అప్పగింత**
- **సమాజ నిర్మాణమే లక్ష్యం**
- **చట్టాలపై అవగాహన కార్యక్రమాలు**

బెస్ట్ వాయిస్ రేవల్లి వనపర్తి ;



వనపర్తి: నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా డి రవిప్రసాద్‌ను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ నియమించారు. ఈ సందర్భంగా డి రవిప్రసాద్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరగాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో పెరుగుతున్న అవినీతి, స్వార్థ రాజకీయాల మధ్య ప్రజల హక్కుల పరిరక్షణకు సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు త్వరలోనే ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. మండల, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి సంస్థ బలోపేతానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మహమ్మద్ అబ్దుల్ రెహమాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





# ఎదురెదురు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

- **పోల్కేపాడు రైస్‌మిల్ వద్ద ప్రమాదం**
- **ఇద్దరికి గాయాలు , కేసు నమోదు**

బెస్ట్ వాయిస్ రేవల్లి వనపర్తి ;

వనపర్తి జిల్లా మండల పరిధిలోని పోల్కేపాడు గ్రామ సమీపంలోని రైస్‌మిల్ వద్ద మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోల్కేపాడు గ్రామానికి చెందిన కావాలి గంగయ్య బుద్ధారం సంతకు కూరగాయలు తీసుకురావడానికి బైక్‌పై వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.గోపాల్పేట నుంచి పోల్కేపాడు వైపు వస్తున్న మూడవ శ్రీను, ఈశ్వర్ ప్రయాణిస్తున్న బైక్‌ను మూడవ శ్రీను వేగంగా నడపడంతో గంగయ్య వాహనాన్ని ఢీకొట్టినట్లు సమాచారం. ప్రమాదంలో ఇరువురికి గాయాలు కాగా, గంగయ్యను వెంటనే ఆస్పత్రికి తరలించారు.అయితే గంగయ్య అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గంగయ్య భార్య జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సైబర్ నేరాలకు అడ్డుకట్ట

- **వినూత్న సాఫ్ట్‌వేర్ రూపొందించిన 17 ఏళ్ల అర్జున్ రామ్**

బెస్ట్ వాయిస్,వరంగల్:



సైబర్ నేరాలు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో వాటికి అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో 17 ఏళ్ల యువకుడు అర్జున్ రామ్ వినూత్న ప్రయత్నం చేశాడు. బాధితులకు తక్షణ సహాయం అందించాలనే ఉద్దేశంతో "Scamsecure1" అనే వెబ్‌సైట్‌ను రూపొందించి అందుబాటులోకి తీసుకువచ్చాడు.2025లో ప్రారంభమైన ఈ వెబ్‌సైట్‌ను భారత ప్రభుత్వం అధికారికంగా గుర్తించడం విశేషంగా నిలిచింది. సైబర్ మోసాలకు గురైన బాధితులు తక్షణమే ఫిర్యాదు చేయగల విధంగా ఈ వేదికను రూపొందించినట్లు అర్జున్ రామ్ తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ విభాగంతో నేరుగా అనుసంధానం ఉండటంతో, బాధితులు నమోదు చేసే ఫిర్యాదులపై కొన్ని గంటల్లోనే స్పందన లభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రస్తుతం సెల్‌ఫోన్ వినియోగం విస్తృతంగా పెరగడంతో, దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆకర్షణీయమైన ఆఫర్లు, నకిలీ లింకులు, అపరిచిత యాప్‌ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. అందువల్ల తెలియని వ్యక్తులు పంపే లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే నకిలీ యాప్‌లు, అనధికార వెబ్‌సైట్ల ద్వారా ట్రేడింగ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సాధారణ ప్రజలు సులభంగా ఉపయోగించుకునేలా ఈ వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు అర్జున్ రామ్ తెలిపారు. సరళమైన లాగిన్ విధానం ద్వారా వినియోగదారులు తమ వివరాలు నమోదు చేసుకుని, తమకు జరిగిన మోసంపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే వెబ్‌సైట్ బృందం, సైబర్ క్రైమ్ విభాగం కలిసి సమన్వయంతో తక్షణ చర్యలు చేపడతాయని చెప్పారు.బాధితులకు న్యాయం జరిగేలా ఈ వేదిక పనిచేస్తుందని, సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం తన లక్ష్యమని అర్జున్ రామ్ పేర్కొన్నారు. చిన్న వయసులోనే సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు వచ్చి పనిచేస్తున్న ఆయన ప్రయత్నాన్ని పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు.

# మట్టెవాడలో విషాదం – మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

బెస్ట్ వాయిస్,వరంగల్:



వరంగల్‌లోని మట్టెవాడ ప్రాంతంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. భూపాలపల్లిలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ సంగీత (33) అత్తగారింట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.సమాచారం ప్రకారం, విధులకు వెళ్లిన సంగీత కొద్దిసేపటికే తిరిగి ఇంటికి వచ్చి, భర్త ఇంట్లో లేని సమయం చూసుకుని ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న మట్టెవాడ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతురాలు వదిలిన సూసైడ్ నోట్‌లో తోటి కానిస్టేబుల్ శ్రీధర్ వేధింపులే తన ఆత్మహత్యకు కారణమని పేర్కొనడం సంచలనం రేపుతోంది. తన ప్రాణాలకు అతడే కారణమని సంగీత లేఖలో వెల్లడించినట్లు సమాచారం.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడు కానిస్టేబుల్ శ్రీధర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేసినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# తెలంగాణ ఉద్యోగుల బదిలీలకు కొత్త మార్గదర్శకాలు..

తరువాయి భాగం



తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నిబంధనలు పనిచేసిన కాలం, వ్యక్తిగత పరిస్థితులు, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. మే 1నుంచి మే 31 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించనున్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం 01012026నాటికి ఓ నిర్దిష్ట స్థానంలో కనీసం మూడు సంవత్సరాలు పూర్తి చేసిన ఉద్యోగులు బదిలీలకు అర్హులు. అయితే జీవిత భాగస్వామి కారణాలతో బదిలీ కోరే ఉద్యోగులకు ఈ మూడు సంవత్సరాల షరతు వర్తించదు. వారికి ప్రత్యేక సడలింపు ఇవ్వబడింది. అదేవిధంగా 3112 2025 నాటికి ఒకే స్థానంలో నాలుగు సంవత్సరాల సేవ పూర్తి చేసిన ఉద్యోగులను అక్కడ కొనసాగించరాదు. అంటే నాలుగు సంవత్సరాలకుపైగా ఒకే చోట పనిచేసిన వారిని తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంటుంది. అయితే, రిటైర్మెంట్‌కు సమీపంలో ఉన్న ఉద్యోగులకు కొంత ఉపశమనం కల్పించారు. 31052027 లోపు పదవీ విరమణ చేయబోయే ఉద్యోగులు నాలుగు సంవత్సరాల సేవ పూర్తి చేసినప్పటికీ, వారు స్వయంగా బదిలీ కోరితే తప్ప వారిని బదిలీ చేయరాదు. ఇక పరిపాలనలో అంతరాయం కలగకుండా ఉండేందుకు ఒకే కేడర్‌లో 40% కంటే ఎక్కువ మంది ఉద్యోగులను బదిలీ చేయకూడదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలతో బదిలీ ప్రక్రియను సమతుల్యంగా నిర్వహించాలనే ఉద్దేశం ప్రభుత్వం వెల్లడించింది. ఈ మార్గదర్శకాలతో ఉద్యోగుల బదిలీలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా జరిగే అవకాశం ఉండనుంది.

## తెలంగాణ వ్యాప్తంగా

# బస్సులు బంద్..?

తరువాయి భాగం

వ్యవహరిస్తోందని, అందుకే సమ్మెకు వెళ్లక తప్పడం లేదని స్పష్టం చేశారు. చర్చలు విఫలం కావడంతో ఆర్టీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిపోల పరిధిలోని కార్మికులను అప్రమత్తం చేసింది. అర్ధరాత్రి ప్రారంభమయ్యే మొదటి షిఫ్ట్ నుంచి ఏ ఒక్క బస్సు కూడా బయటకు రాకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చింది. కార్మికులంతా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని, తమ న్యాయమైన డిమాండ్లు తీరే వరకు వెనక్కి తగ్గేది లేదని యూనియన్ నేతలు భీష్మించుకున్నారు. ఈ క్రమంలో బస్టాండ్‌లు , డిపోల వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించే అవకాశం కనిపిస్తోంది.అర్ధరాత్రి నుంచి బస్సులు నిలిచిపోనుండటంతో సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఉదయం పూట ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు , సుదూర ప్రాంతాలకు ప్రయాణించాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పండుగలు లేదా రద్దీ సమయాల్లో ఇలా సమ్మెకు వెళ్లడం రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది.

Printed, Published & Owned by Kowdagani Jyothi Printed at VM Printers H.No. 8-10-37, Radhika Theatre, Warangal.Telangana- 506002. Published at # 16-1-558/2 SRR Thota,Kareemabad, Warangal. Telangana -506002. Editor: Kowdagani Mohan Rao, RNI No.TELTEL/2016/68994. Cell:9963334550, email: bestvoicenews@gmail.com